# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 13 సెప్టెంబర్ 2024 | పేజీలు 8


ఖాళీగా ఉన్న బౌరంపేట్ సర్వే నెం.472 ప్రభుత్వ భూమి..



# ప్రభుత్వ పాఠశాలకు...

# స్థలం కేటాయించండి

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి బీజేపీ నేతలు వినతిపత్రం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధిలో భాగంగా.. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న తెలంగాణ సర్కార్.. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా.. ప్రజల అవసరాలకు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలకు కేటాయిస్తే బాగుంటుందని బీజేపీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.. దుండిగల్ మండలంలో ఇప్పటికే వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులు పాగవేసినది తెలిసిందే.. బౌరంపేట్ సర్వే నెం.472లో సుమారు 30 ఎకరాలు దిల్ సంస్థకు కేటాయించినట్లు గత నెలలో అదనపు కలెక్టర్ సందర్శనలో తెలిపారు..సర్వే నెం. 166 ప్రభుత్వ భూమి సుమారు 450 ఎకరాలు ఉన్నట్లు సమాచారం.. మాజీ సైనిక ఉద్యోగులకు, స్వతంత్ర సమరయోధులకు ఎంతమందికి కేటాయించారో అంతుచిక్కని సమాచారం.. మల్లంపేట్ సర్వే నెం.170 ప్రభుత్వ స్థలం అదే పరిస్థితి..170పై కలెక్టర్ ఓవైపు లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ కొంత కబ్జాలో ఉండగా..! 170లోనే మరో 12-15 ఎకరాలు మరో కబ్జాదారుని ఆధీనంలో రియల్ దందా చేస్తున్నప్పటికీ, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి..

-2లో

- దుండిగల్ మండలం బౌరంపేట్ సర్వే నెం.472 166 ప్రభుత్వ భూమిని కేటాయించాలని విజ్ఞప్తి..
- ప్రభుత్వ పాఠశాలకు అనువైన స్థలం సర్వే నెం. 472 ఉందని జేసీ దృష్టికి బీజేపీ నేతలు..చ
- బౌరంపేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థులు..



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి బీజేపీ నేతలు వినతిపత్రం..

క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడా కారులతో డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి..



# ఫ్రెండ్లీ పోలిసింగ్‌లో భాగంగా..

# మెగా క్రికెట్ టోర్నమెంట్

## దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ ఈవెంట్..



ఫ్రెండ్లీ పోలీసింగ్ క్రికెట్ ఈవెంట్‌లో ప్రసంగిస్తున్న డీసీపీ కోటిరెడ్డి..

దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 12: సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్ సూచన మేరకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పొలిసింగ్ , ఫ్రెండ్లీ పొలిసింగ్‌లో భాగంగా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు, పోలీస్ ఉద్యోగులు,

-2లో

- ముఖ్య అతిథిలుగా పాల్గొన్న డీసిపి కోటిరెడ్డి ఐపీఎస్, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు..
- క్రికెట్ టోర్నమెంట్‌లో పాత్రికేయులు, పలు గ్రామాల యువకులు, మున్సిపల్, పోలీస్,అధికారుల జట్లు.
- భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ యువకుల జట్టు ఫైనల్ ట్రోఫీని గెలుపొందారు..
- క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పోలీసులు..

## గణేష్ మండపం వద్ద..

# 4 వేల మందికి అన్నప్రసాదం..

### సూరారం సాయిబాబా నగర్ కృషికాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం..



- ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..
- అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ముఖ్య అతిథి వినోద్‌ను శాలువాతో సత్కరించారు..
- కృషికాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు వేల మంది భక్తులకు అన్న ప్రసాదం..

-4 లో

# ఉపాధ్యాయులను సన్మానించిన.. కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..



-3 లో

- విద్యార్థుల అజ్ఞానపు చీకట్లను తొలగించే గురువులకు వందనం..
- ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం..
- గురువులను సన్మానించిన 16వ వార్డు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..

# ప్రభుత్వ పాఠశాలకు.. స్థలం కేటాయించండి..

## ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు స్థలం కేటాయించండి: బీజేపీ..

దుండిగల్ మండలం బౌరంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మరియు ఉన్నత పాఠశాలకు, సర్వే నెం.472, 166 ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు కేటాయించాలని, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి బీజేపీ నేత ఆకుల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.. అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్నందున పాఠశాల సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.. బౌరంపేట్ గవర్నమెంట్ స్కూల్‌కి ప్రభుత్వ స్థలం కేటాయించాలని..! ప్రస్తుతం అర్థ ఎకరంలో ఉన్న పాఠశాల సరిపోవడం లేదని, సరైన వసతులు కూడా లేవని ఆరోపించారు.. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల మొత్తం కలిపి 800 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు.. ప్రస్తుతం పాఠశాల ప్లేగ్రౌండ్ సరిపోవడం లేదని అన్నారు.. బౌరంపేటలోని సర్వే నెం. 166, 472 ప్రభుత్వ భూముల్లోని ఏక్కడైనా ఐదు ఎకరాలు కేటాయించాల్సిందిగా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.. సానుకూలంగా స్పందించిన జేసి పాఠశాలకు స్థలం కేటాయిస్తామని తెలిపారని అన్నారు.. జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈవో) దృష్టికి కూడా తీసుకెళ్ళితే, తప్పకుండా కేటాయిస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారని బీజేపీ నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, ఆకుల సతీష్, గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు..



ఇరుకు ఇరుకుగా బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాల ఆవరణం..

# ఫ్రెండ్లీ పోలిసింగ్‌లో భాగంగా.. మెగా క్రికెట్ టోర్నమెంట్..









- మొదటి పేజి తరువాయి

పాత్రికేయుల జట్లతో పాటు..! పలు గ్రామాల, కాలనీల యువకులు పాల్గొన్నారు..

మొత్తంగా 10 రోజులు నిర్వహించిన ఈ ఈవెంట్‌లో 14 జట్లు పాల్గొనగా భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ వర్సెస్ గండిమైసమ్మ యువకుల టీమ్స్ ఫైనల్లో తలపడ్డారు..

చివరికి భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ యువకుల జట్టు ఫైనల్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు.. అనంతరం గెలుపొందిన జట్టుకి ముఖ్య అతిధిగా పాల్గొన్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి ట్రోఫీని అందచేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను, కాలనీల ప్రజలను పోలీసులతో స్నేహా పూర్వకంగా ఉంటూ, ఒకరికొకరు సహకరించుకునేందుకు ఇటువంటి టోర్నీలను నిర్వహస్తున్నామని తెలియజేశారు.

ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకారం అందచేసిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్సైలు రామ్మోహన్ రెడ్డి, శంకర్, డిఐ సతీష్, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులను సన్మానించిన.. కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..







- విద్యార్థుల ఆజ్ఞానపు చీకట్లను తొలగించే గురువులకు వందనం..
- ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం..
- గురువులను సన్మానించిన 16వ వార్డు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..



**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** సెప్టెంబర్ 5న గురు పూజోత్సవం జరుపుకున్న సందర్భంగా.. ఉపాధ్యాయ దినోత్సవం వారోత్సవాలలో భాగంగా బౌరంపేట్‌లో ఘనంగా నిర్వహించారు.. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ పదానికి పర్యాయ పదంగా నిలిచి, భారత రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు అధిరోహించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వారోత్సవాల సందర్భంగా..! ప్రతి ఏటా టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది , యువతను అత్యున్నత శిఖరాలను చేరవేస్తున్న గురువులందరికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్‌సి డైరెక్టర్ సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ 16వ వార్డ్ కమిటీ అధ్యక్షులు మన్నె శేఖర్ ముదిరాజ్, నాయకులు కటకం విరేష్, వెంకట్, ప్రభు మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..








# ఇన్సూరెన్స్ కంపెనీలకు జనాలు క్యూ...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 12:** నీట మునిగిన విజయవాడ ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. ఇళ్లకు చేరిన ప్రజలు ఇంటిని సర్దుకుంటున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసుకుంటున్నారు. ఓవైపు ప్రభుత్వం కూడా జరిగిన నష్టంపై లెక్కలు తీస్తోంది. ఓ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఫైనల్ రిపోర్ట్‌పై కసరత్తు చేస్తోంది. ఎంత చేసిన పూర్తి స్థాయి నష్టం పూడ్చడం ప్రభత్వం వల్ల అయ్యే పని మాత్రం కాదు. అందుకే వీలైనంతగా ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే చెడిపోయిన వాహనాల ఇన్సురెన్స్‌పై ఫోకస్ చేసింది. వరదల్లో చాలా వరకు టూవీలర్స్, ఇతర వెహికల్స్ డ్యామేజీ అయ్యాయి. కొన్ని కొట్టుకుపోయాయి. మరికొన్నింటిని ప్రజలు మరమ్మతులు చేయించుకుంటున్నారు. అయినా అవి పని చేస్తాయో లేదో కూడా తెలియదు. వీటినే నమ్ముకున్న ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందుకేప్రభుత్వ బీమా కంపెనీలతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపించింది. బీమా సంస్థ ప్రతినిధులతో మాట్లాడిన ప్రభుత్వం వెహికల్ ఇన్సూరెన్స్ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపించింది. అన్ని బీమా సంస్థలను ఒక చోట చేర్చింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ పరిష్కారం కోసం విజయవాడలోని మాంటిస్సోరి కాలేజీలో ప్రతినిధులు ఓ ఫెసిలిటీ సెంటర్ పెట్టారు.మూడు రోజులుగా వందల మంది ప్రజలు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారు. బీమా డబ్బుల కోసం రిక్వస్ట్‌లు పెట్టుకుంటున్నారు. దాదాపు 27 బీమా కంపెనీలు ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఒక్క వాహనదారులే కాకుండా వ్యాపారులు కూడా ఈ ఫెసిలిటీ సెంటర్‌కు వస్తున్నారు. బీమా సొమ్ము క్లెయిమ్ కు రిక్వస్ట్‌లు పెట్టుకుంటున్నారు. విజయవాడలో దాదాపు వారం పదిరోజులుగా వరద నీటిలో ఉండిపోయిన వాహనాలు ఉండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామంటున్నారు ప్రజలు. అందుకే పూర్తి స్థాయిలో క్లెయిమ్స్ వచ్చే చూడాలని కంపెనీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. బీమా కంపెనీలు కూడా టూ వీలర్స్‌కు, ఇతర వాహనాలకు వేర్వేరుగా లెక్కకట్టి రిజిస్ట్రేషన్ చేసిన సంవత్సరం బట్టి బీమా ఇచ్చే ఆలోచనలో ఉన్నాయి. ఈ డబ్బులు కూడా వన్‌టైం సెటిల్‌మెంట్‌గా వినియోగదారులకు ఇవ్వాలని చూస్తున్నారు.

జరిగిన నష్టంతో పోల్చుకుంటే మాత్రం కంపెనీలు ఇచ్చింది చాలా తక్కువని వాపోతున్నారు ప్రజలు. ఉదారంగా ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారు. అంతే కాకుండా మునిగిపోయిన వాహనాల ఫొటోలు అడుగుతున్నారని వాటిని ఎలా తీసుకొస్తామని ప్రశ్నిస్తున్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కూడా క్లెయిమ్ కావడం లేదని వాపోతున్నారు. అయితే పేపర్స్ లేవని ఇతర డాక్యుమెంట్స్ లేవనే బెంగ వద్దని నెంబర్ ఉంటే చాలు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు

# గణేష్ మండపం వద్ద.. 4 వేల మందికి అన్నప్రసాదం..

## సూరారం సాయిబాబా నగర్ కృషికాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం..



సాయిబాబా నగర్ కృషికాలనీలో ప్రత్యేక పూజలు అందుకుంటున్న గణన నాథుడు..



ముఖ్య అతిథి వారాల వినోద్ కుమార్‌ను శాలువాతో సన్మానిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ..



భక్తులకు అన్నప్రసాదం అందజేస్తున్న అసోసియేషన్, ఉత్సవ కమిటీ సభ్యులతో వారాల వినోద్..

- ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..
- అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ముఖ్య అతిథి వినోద్‌ను శాలువాతో సత్కరించారు..
- కృషికాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు వేల మంది భక్తులకు అన్న ప్రసాదం..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** కుత్బుల్లాపూర్ సూరారం సాయిబాబా నగర్ కృషి కాలనీలో, వినాయక చవితి నవరాత్రుల వేడుకల్లో భాగంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.. కృషి కాలనీలో కొలువుదీరి, అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ భక్తుల ప్రత్యేక పూజలు అందుకుంటున్న బొజ్జ గణపతి సన్నిధిలో, గురువారం గణేష్ ఉత్సవకమిటి దగ్గరుండి భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.. వినాయకునికి గత కొన్నేండ్లుగా ఈ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.. ప్రతీ యేటా ఈ గణేష్ నవరాత్రులు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.. ముఖ్య అతిథి వినోద్ కుమార్ మాట్లాడుతూ కృషి కాలనీలో పూజలు అందుకుంటున్న గణనాథుని ఆశీస్సులతో కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని,

కాలనీ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేటట్లు బొజ్జగనపయ్య చల్లగా చూస్తారని అన్నారు.. గురువారం అన్నప్రసాదం స్వీకరించడానికి సుమారు నాలుగు వేలమంది భక్తులు వచ్చారని వారాల వినోద్ తెలిపారు.. ఈ అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాజ్‌కుమార్ ముదిరాజ్,సిద్దుగౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బైరెష్ గౌడ్, కిషోర్, రామ్ రెడ్డి, ఎం.మైసగౌడ్, సిహెచ్.గణేష్, మల్లేష్, పూర్ణచందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, ప్రవీణ్, గోవర్ధన్ రెడ్డి, శంకర్ మురళీ రెడ్డి, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

---

# హేమ డ్రగ్స్ తీసుకుంది... తేల్చి చెప్పిన పోలీసులు

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ బెంగళూరు, సెప్టెంబర్ 12:** బెంగళూరు ఎలక్ట్రానిక్స్ సిటీ సమీపంలోని ఫామ్‌హౌస్‌లో మే 15న నిర్వహించిన రేవ్ పార్టీపై దాడి చేసిన సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ( సీసీబీ ) అధికారులు సోమవారం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. నటి హేమ సహా ఇతర సినీ నటులు పాల్గొన్నారన్న ఆరోపణలతో.. ఈ రేవ్ పార్టీ కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయింది. వాసు అనే వ్యక్తి బర్త్ డేతో పాటు తన ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఈ పార్టీ ఏర్పాటు చేశాడు.కేసు దర్యాప్తును పోలీస్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ లీడ్ చేశారు. తాజాగా ఆయన 1,086 పేజీల ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించారు. అందులో నటి హేమ ఎండీఎంఏ సేవించిందని పేర్కొన్నారు. అందుకు సంబంధించి ఆమె వైద్య పరీక్ష ఫలితాలను జతపరిచారు. పార్టీకి హాజరైన మరో నటికి టెస్టులు చేయగా.. డ్రగ్స్ నెగెటివ్ వచ్చిందని.. ఆమె సాక్షుల్లో ఒకరిగా పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీలో పట్టుబడిని తర్వాత హేమ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. తాను అసలు ఆ పార్టీకే వెళ్లలేదని.. హైదరాబాద్‌లో ఉన్నట్లు వీడియో విడుదల చేసింది. తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని తెలిపింది. అయితే ఆమె మెడికల్ రిపోర్టు పాజిటివ్ అని తేలడంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఆపై ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హేమ? వాసు, అరుణ్‌లకు ఫ్రెండ్. వారు ఆమెను పార్టీకి ఆహ్వానించారు.చార్జిషీట్‌లో మొత్తం 88 మందిని నిందితులుగా గుర్తించారు. వాసు, అతని స్నేహితులు చిత్తూరు జిల్లాకు చెందిన డెంటిస్ట్ రణధీర్ బాబు, కోరమంగళకు చెందిన అరుణ్ కుమార్, నాగబాబు, మహ్మద్ అబూబకర్, అగస్టిన్ దాదాగా గుర్తింపు పొందిన నైజీరియన్ దేశస్థుడ్ని పార్టీ ఆర్గనైజ్ చేసినందుకు, డ్రగ్స్ సప్లై చేసినందుకు నిందితులుగా చేర్చారు. హేమతో సహా మిగిలిన 79 మంది నిందితులపై ఎన్‌డిపిఎస్ చట్టం సెక్షన్ 27 (బి) ? (ఏదైనా మాదక ద్రవ్యం లేదా సైకోట్రోపిక్ పదార్థం సేవించినందుకు శిక్ష) కింద బుక్ చేశారు. సెక్షన్ ప్రకారం, నిందితులకు ఆరు నెలల వరకు జైలు

శిక్ష లేదా రూ. 10,000 వరకు జరిమానా శిధిస్తారు. లేదా కోర్టు విచక్షణ మేరకు జైలు శిక్షతో పాటు ఫైన్ ఫైన్ రెండూ వేయవచ్చు. నిందితుల కాల్ డిటైల్స్ రికార్డు (సీడీఆర్)ను కూడా పోలీసులు కోర్టుకు సమర్పించారు. స్పాట్‌లో ఎండిఎంయే మాత్రలు, ఎండిఎంయే క్రిస్టల్, ఆరు గ్రాముల హైడ్రో గంజాయి, ఐదు గ్రాముల కొకైన్, కొకైన్ పూతతో కూడిన 500 రూపాయల నోటు, 6 కిలోల హైడ్రో గంజా, 5 మొబైల్ ఫోన్లు, వోక్స్‌వ్యాగన్ కారు, ల్యాండ్ రోవర్ కారు వంటివి సీజ్ చేసినట్లు.. చార్జ్‌షీట్‌లో చూపించారు.

ప్రభుత్వ భూముల కబ్జాలపై బీజేపీ నేతల ఫిర్యాదు..



- అప్రోచ్ రోడ్ లేకుండానే నిబంధనలు ఉల్లంఘించి ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కు హెచ్ఎండిఏ అనుమతులు..
- ప్రభుత్వ భూముల కబ్జాలపై అధికారుల నిర్లక్ష్యానికి బీజేపీ నేతలు పత్రికా ప్రకటన జారీ..
- సంబంధిత అధికారుల విధులు పారదర్శకంగా లేవని ఆరోపిస్తున్నారు..
- సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో 1.34 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి రక్షించాలని కోరిన బీజేపీ..

# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై..

# రెవెన్యూ నిర్లక్ష్యం..?

అప్రోచ్‌రోడ్డు లేకుండానే.. హెచ్ఎండిఏ అనుమతులు..

ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై చర్యలకై త్వరలో 'హైడ్రా'కు ఫిర్యాదు చేస్తాం: బీజేపీ..


బౌరంపేట్ సర్వే నెంబర్ 166 కబ్జాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు..

రెవెన్యూ సర్వే చేయకుండానే ఎన్ఓసి, స్కెచ్‌మ్యాప్ జారీచేసినట్లు ఆరోపణలు..

మేడ్చల్ జిల్లా

**బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 454 ప్రభుత్వ భూమిలో 400 గజాల స్థలం ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్డుగా చూపించి, హెచ్ఎండిఏ అనుమతులు పొందిన ఆకృతి కన్‌స్ట్రక్షన్‌పై బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు.., ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454లో 01-34 ఎకరాల సర్కారు భూమికి ఫెన్సింగ్ వేసి రక్షించాలని కోరారు.. అదేవిధంగా హెచ్ఎండిఏ సైట్ విజిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అప్రోచ్ రోడ్ లేకున్నా ప్రభుత్వ భూమిని అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడంపై అడిషనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు.. బాచుపల్లి రెవెన్యూ అధికారులు సైతం ప్రభుత్వ భూమి ఆక్రమించిన, ఆకృతి కన్‌స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరినట్లు తెలిపారు.. ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే హైడ్రాకు కూడా అతి త్వరలోనే ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు ఆకుల సతీష్, పీసరి కృష్ణారెడ్డి అన్నారు..







ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఆకృతి కన్‌స్ట్రక్షన్ అక్రమంగా హెచ్ఎండిఏ అనుమతులు..





## ఒక సర్వే నెంబర్‌తో..మరో సర్వే నెంబర్ భూమిలో తిష్ట (166/9)..

ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ బౌరంపేట్‌లో సర్వే నెంబర్ 166/9 పేరుతో అత్యంత ఖరీదైన 04-13 ఎకరాల ప్రభుత్వ భూమి, బౌరంపేట పాత కమాన్ సమీపంలో రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.. రెవెన్యూ ఎన్ఓసి పొందిన వ్యక్తి పహనీలో ఎక్కడ కూడా లేకపోవడం శోచనీయం.. అదేవిధంగా సదరు 166/9 సర్వే నెంబర్ భూమి, క్రీక్ స్కూల్ పక్కన రావడం..! సంబంధిత సర్వే నెంబర్ గతంలోనే మరొకరికి కేటాయించినట్లు ఉందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు.. సర్వే నెంబర్ 166/9 పేరుతో..! క్రీక్ స్కూల్ నుండి, ఇటీవల కాలంలో కిలోమీటర్ అవతల..! ఎలాంటి సర్వే నిర్వహించ కుండానే..! కత్వ చెరువుకు దగ్గరలో దర్జాగా రెవెన్యూ స్కెచ్‌మ్యాప్ జారీ చేసినట్లు ఆరోపించారు.. ఓవైపు సర్వే లేదు, మరోవైపు ఎలాంటి అనుమతులు కూడా తీసుకోకుండా కత్వ చెరువు వద్ద ఉన్న (166/1) ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని నిర్మించిన అక్రమ కట్టడాలను..! గతంలో రెండు సార్లు కూల్చి వేసినప్పటికీ..! యధేచ్ఛగా షెడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.. నర్సింగరావు కేటాయించిన ఎక్స్ సర్వీస్ మెన్ కోట ఎన్ఓసి కాఫీ కూడా నిజమైనదా లేక నకిలీదా అనే విషయాన్ని లోతుగా పరిశీలించాలని..! రూ100 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని బీజేపీ నేతలు కోరారు.. బౌరంపేట కమాన్ కత్వ చెరువు వద్ద ఆక్రమణక, అక్రమ నిర్మాణం పనులకు తహశీల్దార్ సహకరించడంపై, అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.. తక్షణమే స్పందించిన అడిషనల్ కలెక్టర్ నిర్మాణ పనులు కూల్చివేయాలని మరియు ప్రభుత్వ భూమి బోర్డు పెట్టాలని దుండిగల్ తహశీల్దార్ మతీన్‌కి ఆదేశించినట్లు తెలిపారు.. అవసరమైతే కోర్టుకి కౌంటర్ ఫైల్ చేయమని, 166/9 ఎన్వోసీని కూడా పరిశీలించమని దుండిగల్ ఎమ్మార్వోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, పీసరి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



గతంలో సర్వే నెం.166 ప్రభుత్వ భూమిని సందర్శించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.. ఫైల్ ఫొటో





Prajavani Acknowledgement Receipt

## జాతీయ రహదారిపై ప్రమాదం




ముమ్మిడివరం, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:
ముమ్మిడివరం మండలం బొండాయికోడు సమీపంలో జాతీయ రహదారిపై నుండి పంట కాలువలోకి బొల్తా పడింది. ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ముమ్మిడివరం పోలీసులు విచారిస్తున్నారు

## జోరుగా రేషన్ బియ్యం దందా




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ కరీంనగర్, సెప్టెంబర్ 12:** వరంగల్ కమిషనరేట్ పరిధిలో పీడీఎస్ రైస్ దందా జోరుగా నడుస్తోంది. రేషన్ షాపులతో పాటు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేయడం, ఆ తరువాత ఎక్కువ రేటుతో ఇతర రాష్ట్రాలు, కోళ్ల ఫారాలకు తరలిస్తూ కొంతమంది దొడ్డిదారిన బిజినెస్ నడిపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ దందా ఎక్కువ కావడంతో వరంగల్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ అక్రమ దందా స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు కమిషనరేట్ పరిధిలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి రూ.13 లక్షల 41 వేల విలువైన 516 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు.ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రాంతంలో కొంతమంది పక్కదారి పట్టిస్తున్నారు. ఇలా అక్రమ దందా చేసే వారికి వర్ధన్నపేట శివారులోని మహేశ్వరి రైస్ మిల్ అడ్డాగా మారిందనే ఆరోపణలున్నాయి. వరంగల్ పోలీసులకు సమాచారం అందగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి, వాహనాల్లో మహేశ్వరి మిల్కు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు వర్ధన్నపేట పోలీసుల సహాయంతో టాస్క్ ఫోర్స్ ఆఫీసర్లు తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు పీడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న టీఎస్ 30 టీఏ1851 మహీంద్రా మినీ వాహనాన్ని పట్టుకోగా.. దాని డ్రైవర్ బాలు అనే యువకుడు పోలీసులు కండ్లు గప్పి పారిపోయాడు. అనంతరం మహేశ్వరి రైస్ మిల్లు ఓనర్ కొత్త రాజును అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత మిల్లును సోదా చెయ్యగా సుమారు 12 లక్షల 48 వేల విలువ గల 480 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. దీంతో బియ్యాన్ని సీజ్ చేసి, నిందితుడిని విచారణ నిమిత్తం వర్ధన్నపేట పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.కమిషనరేట్ వెస్ట్ జోన్ పరిధి అయిన జనగామలో బియ్యం దందా అడ్డూఆపు లేకుండా నడుస్తోందనే ఆరోపణలున్నాయి. జనగామ మార్కెట్ ప్రాంతానికి చెందిన రోకళ్ల నాగులు అనే వ్యక్తి రేషన్ బియ్యం దందా చేస్తున్నట్టుగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అందగా.. బుధవారం ఉదయం ఆయన ఇంటిపై రైడ్ చేశారు. అక్కడ అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ చేసి ఉంచగా.. టాస్క్ ఫోర్స్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడ స్టోర్ చేసి ఉన్న దాదాపు రూ.93 వేల 600 విలువైన 36 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేశారు.

# నితీశ్ కు నో ఎంట్రీ..

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ పాట్నా, సెప్టెంబర్ 12:** దేశంలో రాజకీయ వాతావరణం మారినప్పుడుల్లా గోడదూకడం బిహార్ సీఎం నితీశ్ కుమార్‌కు అలవాటుగా మారిందని ఆర్‌జేడీ విమర్శించింది. ఇకపై అతడిని మళ్లీ అక్కున చేర్చుకునేది లేదని ఆ పార్టీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ తేల్చి చెప్పారు. ఇప్పటికే రెండు సార్లు నితీశ్‌కు అవకాశం కల్పించి మోసపోయామని మళ్లీ అతడు డ్రామాలు మొదలు పెట్టాడని.. ఈ సారి నమ్మేదే లేదని ఆర్జేడీ అధినేత తేల్చి చెప్పారు. ఇప్పటికే ఈ విషయంపై ఆ పార్టీ సీనియర్ నేత.. తేజస్వీ యాదవ్ స్పష్టమైన ప్రకటన చేశారు. బీజేపీతో అలయన్స్‌లో ఉన్నందుకు చేతులు జోడించి తమ పార్టీ ఎమ్మెల్యేల ఎదుట నితీశ్ క్షమాపణలు కోరారని.. అయినా ఆయన్ని విశ్వసించబోయేది లేదని చెప్పారు. ఈ కప్పదాట్ల వ్యవహారాలకు కాలం చెల్లిందని.. రెండు సార్లు మోసపోయిన తాము మరోసారి మహాకూటమిలోకి ఆయన్ని రానిచ్చేదే లేదని.. మహాఘట్ బంధన్ ద్వారాలు మరోసారి ఆయన కోసం తెరుచుకోబవని తేజస్వీ కుండబద్దలు కొట్టారు. నితీశ్ కుమార్ తేజస్వీతో భేటీ అయిన కాసేపటికే ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. నితీశ్ చేసే ప్రమాణాలన్నీ నీటి మూటలనేనని.. అతడిపై ఎవరికీ నమ్మకం లేదని.. ఆయన ఎప్పుడైనా తన మనసు మార్చుకోగల ఊసరవెల్లి అని తేజస్వీ



వ్యాఖ్యానించారు. రెండు సార్లు జాలిపడి రాజకీయంగా ప్రాణదానం చేస్తే ఆ వెంటనే తమకు వెన్నుపోటు పొడిచారని తేజస్వీ పేర్కొన్నారు. ఈ సారి మాత్రం అలాంటి తప్పు జరగబోదన్నారు. అర్‌జేడీని రూట్ లెవల్లో పటిష్ఠం చేయడమే లక్ష్యంగా తేజస్వీ యాదవ్ ఆభార్ యాత్రను మంగళవారం ప్రారంభించారు. తొలిరోజును కార్యకర్త సందర్శన్- సంవాద్ పేరుతో కార్యకర్తల కష్టనష్టాలను విన్నారు. వారి నుంచి పార్టీ కోసం సలహాలు తీసుకున్నారు. భాజపా- జేడీయూ అలయన్స్‌లో నితీశ్ నేతృత్వంలో కొనసాగుతున్న సర్కార్‌కు బిహార్ ప్రజల రక్షణ గురించి అసలు పట్టడం లేదని.. లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిని నేరాలు మితి మీరి పోయాయని తేజస్వీ ధ్వజమెత్తారు. 2025 ఎన్నికల్లో తాము అధికారంలోకి రావడం తథ్యమని చెప్పారు.మొదటిసారి 2013లో ఎన్డీయే అలయన్స్ నుంచి బయటకు వచ్చిన నితీశ్ ఆ కూటమితో 17 బంధానికి తెరదించారు. ఆ తర్వాత 2014 లోక్‌సభ ఎన్నికల్లో దెబ్బతిన్నారు. వెంటనే వ్యూహం మార్చిన ఆయన.. ఒకప్పటి స్నేహితుడు, నాటికి ఆగర్భ శత్రువులా ఉన్న ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు స్నేహహస్తం అందించారు. ఆ తర్వాత 2015లో ఆర్జేడీ తో అధికారం పంచుకున్న నితీశ్.. రెండేళ్లు తిరగక ముందే మహాఘట్‌బంధన్‌కు రాంరాం చెప్పి మళ్లీ ఎన్డీయే తో కలిశారు. 2020 ఎన్నికల్లో మళ్లీ భాజపాతో కలిసి అధికారాన్ని చేజిక్కించుకున్న నితీశ్ మళ్లీ 2022లో భాజపాకు దూరం జరిగి ఆర్జేడీ తో జట్టు కట్టి మహాఘట్‌బంధన్‌కు జైకొట్టారు. మళ్లీ 2024 సార్వత్రిక సమరం సమయానికి ఎన్డీయే గూటికి చేరి కూటమిలో మూడో అతి పెద్ద పార్టీగా అవతరించారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికల సైరన్ మోగే సమయం దగ్గర పడుతుండడంతో ఆర్జేడీ కి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే ఈ సారి నితీశ్‌ను నమ్మేది లేదని ఆర్జేడీ అధినాయకత్వం తేల్చిచెప్పింది.

# కాంగ్రెస్ కండువాలు కాదు... దేవుడి కండువాలు

## తెరపైకి కొత్త వాదనతో జంపింగ్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** పార్టీ ఫిరాయింపులు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి. పార్టీ మారిన ముగ్గురిపై నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించడంతో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకోగా, అందులో ముగ్గురిపై కోర్టులో కేసు వేసింది బీఆర్ఎస్. ఆ ముగ్గురిపై చర్యలకు కోర్టు ఆదేశించడంతో ఇప్పుడు మిగిలిన ఏడుగురు కొత్త వాదన తెరపైకి తెస్తున్నారు. మేము పార్టీ మారలేదని చెబుతుండటంతోపాటు తమ మెడలో వేసిన మూడు రంగుల కండువాలు దేవుడి కండువాలుగా ప్రచారం మొదలుపెట్టారు. అనర్హత వేటు నుంచి తప్పించుకోడానికి తాము పార్టీ మారలేదని చెప్పుకోవడమే కాకుండా కాంగ్రెస్ కండువాకు పేరు మార్చి దేవుడి కండువాలుగా కలరింగ్ ఇవ్వడమే ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ నుంచి మొత్తం పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా, అందులో ముగ్గురు పార్లమెంట్ ఎన్నికల ముందు మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాలు పట్టుకుని ప్రచారం చేశారు. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం కనుక వారిపై అనర్హత వేటు వేయాల్సిందిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేసింది బీఆర్ఎస్. ఆ తర్వాత హైకోర్టును కూడా ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పైనే రెండు రోజుల క్రితం అనర్హత పిటిషన్‌పై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది హైకోర్టు. దీంతో మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు అలర్ట్ అయ్యారుఅనర్హత వేటు వేయించుకుని ఎక్కడ ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తోందననే ఆలోచనతో అబ్బే? తాము పార్టీ మారలేదని? అభివృద్ధి పనుల కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశామని చెబుతున్నారు. అంతేకాకుండా సాంకేతికంగా తాము కప్పుకున్నది కాంగ్రెస్ కండువా కాదని? కాంగ్రెస్ కండువా అయితే దానిపై ఆ పార్టీ గుర్తు, పార్టీ అధ్యక్షుల ఫొటోలు ఉండాలి కదా? అని ఎదురు ప్రశ్నిస్తున్నారు. తాము సీఎంను కలిస్తే దేవుడి కండువా కప్పి సత్కరించారని ప్రచారం స్టార్ట్ చేశారు.ఇలా దేవుడి కండువాలు కప్పుకున్నామంటున్న ఎమ్మెల్యేల వాదనలను నెటిజన్లు ఏకిపారేస్తున్నారు. పార్టీ ఫిరాయించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్‌గా నియమించింది ప్రభుత్వం. కాంగ్రెస్ ఎమ్మెల్యేకు పీఏసీ పదవి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని వివరణ ఇచ్చారు ఎమ్మెల్యే గాంధీఎమ్మెల్యే వాదన ఇలా ఉంటే? ఆయన సోషల్ మీడియా అకౌంట్లలో కాంగ్రెస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే గాంధీ స్వయంగా ప్రకటించిన పోస్టుల సంగతేంటి? అంటూ నిలదీస్తున్నారు నెటిజన్లు. ఇక గాంధీని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తూ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి చేసిన పోస్టును ట్రోల్ చేస్తున్నారు. ఒక్క గాంధీయే కాదు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల్లో ముగ్గురు తప్ప మిగిలిన ఏడుగురు దేవుడి కండువాలన్న వాదనే ఎత్తుకున్నారు.వాస్తవానికి ఒక పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే? ఇంకో పార్టీ వేదికలపై కనిపించడంగానీ, ఆ పార్టీ జెండాలు, చిహ్నాలను ప్రచారం చేయడం, సొంత పార్టీ నేతలను విమర్శించడం.. వంటివి ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకే వస్తాయి. ఇలా ఈ ఏడుగురు ప్రభుత్వంతో రాసుకుపూసుకు తిరగడమే కాకుండా? కాంగ్రెస్ నాయకులుగా చెలామణి అవుతున్న విషయమే ఎప్పటికప్పుడు ఆధారాలు సేకరిస్తోంది బీఆర్ఎస్. దీంతో బీఆర్ఎస్ చర్యలకు విరుగుడుగా దేవుడి కండువాలు అన్న కొత్త వాదన తెరపైకి తెస్తున్నారు జంపింగ్ ఎమ్మెల్యేలు. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో కానీ, ఎమ్మెల్యేల కొత్త వాదన మాత్రం రాజకీయంగా ఆసక్తికరంగా మారుతోంది.

# కేసీఆర్ సైలెంట్ వెనుక ...రీజనేంటీ

**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** ప్రజా క్షేత్రంలో ఓడిపోయినా.. న్యాయస్థానంలో గెలిచామని గులాబీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నా రా? ఈ విషయంలో కేసీఆర్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు? ఎమ్మెల్యేలపై వేటు కష్టమనే విషయం ఆయనకు ముందే తెలుసా? అందుకోసమే న్యాయస్థానం తీర్పు ఇచ్చినా సైలెంట్ ఉన్నారా? పార్టీ నుంచి వెళ్లబోయే ఎమ్మెల్యేలను ఆపేందుకు ఈ ఎత్తుగడ వేశారా? ఇలా రకరకాల ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి.తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై బీఆర్ఎస్ నేతలు వేసిన అనర్హత పిటిషన్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ అంశాన్ని కేవలం నాలుగు వారాల్లో తేల్చాలని స్పీకర్ కార్యాలయం కార్యదర్శిని ఆదేశించింది.న్యాయస్థానం తీర్పుపై గులాబీ పార్టీ నేతలు ఎంజాయ్ చేశారు.. చేస్తున్నారు. కేసు గురించి ఏం జరుగుతుందో కూడా బీఆర్ఎస్ నేతలకు అంతా తెలుసు. న్యాయస్థానం తీర్పు రాగానే అదిగో ఉప ఎన్నికలు వస్తున్నాయంటూ హడావుడి తప్పితే.. ఏమీ ఉండదని వాళ్లకూ తెలుసు.ఇక్కడ చాలా అంశాలను ప్రస్తావిస్తున్నారు కాంగ్రెస్ వాదులు. ఎమ్మెల్యేల అనర్హత గురించి నిర్ణయం తీసుకునే అధికారం న్యాయస్థానాలకు లేదని చెబుతున్నారు. ఏది జరిగినా స్పీకర్ నిర్ణయం మేరకు మాత్రమే ఉంటుంది. ఆయన నిర్ణయంపై న్యాయస్థానం రాజ్యాంగ సమీక్ష చేసే అధికారం కలిగి ఉంటాయని కొన్ని కేసుల సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయం తెల్సిందే.న్యాయస్థానం గడువు ఇచ్చిన నాలుగువారాలు అంటే ఒక నెల. నాలుగు వారాల తర్వాత న్యాయస్థానం ఇచ్చే తీర్పును డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయవచ్చు. ఇక్కడ కుదరదంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు. ఈ తతంగమంతా అయ్యేసరికి మూడు లేదా నాలుగేళ్లు పడే ఛాన్స్ వుందని అంటున్నారు.అందుకే ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ సైలెంట్‌గా వున్నారని, అంత హ్యాపీగా లేరని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ తరహా పనులే చేసిందని గుర్తు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు.బీఆర్ఎస్ నుంచి వెళ్లిన, త్వరలో వెళ్లబోతున్న ఎమ్మెల్యేలను కాస్త భయపెట్టడం తప్పితే మరొకటి లేదన్నది ఆ పార్టీ నేతలే స్వయంగా చెబుతున్నారు. ఎమ్మెల్యేల అనర్హత గురించి మాట్లాడే నైతిక హక్కు కారు పార్టీకి లేదంటున్నారు. గడిచిన పదేళ్లు కేసీఆర్ వివిధ పార్టీలను బీఆర్ఎస్‌లో కలిపేశారని గుర్తు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా చేయలేదని అంటున్నారు. ఆ పార్టీలో లైఫ్ ఉందని భావించిన నేతలు వస్తున్నారని అంటోంది. ఎమ్మెల్యే అనర్హతపై బీజేపీ నేతలు నోరు ఎత్తే ఛాన్స్ లేదని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. గడిచిన పదేళ్లు కేంద్రంలోని మోదీ సర్కార్ ఆ తరహా ఎత్తుగడులు ఎన్నో చేసిందని అంటున్నారు.పెద్దల సభలో మెజార్టీ లేకుండా ప్రత్యర్థి పార్టీ నేతల చేత రాజీనామా చేయించి బలాన్ని పెంచుకుందని అంటున్నారు. ఇప్పుడూ అదే చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రీసెంట్‌గా టీఎంసీ రాజ్యసభ సభ్యుడు రాజీనామా వెనుక ఇదే జరిగిందని గుర్తు చేస్తున్నారు. గతంలో టీడీపీ ఎంపీలను ఆ పార్టీకి రాజీనామా చేయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు



# అమ్మో... ఎంత హడావిడి చేసిందో...

## కడుపు ఉందని.... డ్రామా...

**వరంగల్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** భారంగా నడుచుకుంటూ వైద్యుల వద్దకు వెళ్లి తనకు డెలివరీ చేయాలని కోరింది. పురిటి నొప్పులు వస్తున్నాయని హంగామా చేసింది. ఆ గర్భిణికి అవస్థ ఎక్కువగా ఉన్నదేమోనని వైద్యులంతా అలర్ట్ అయ్యారు. డెలివరీకి ఏర్పాట్లు చేశారు. సిబ్బంది కూడా సిద్ధమైంది. ఇంతలోనే తాను ఒకసారి వాష్‌రూం వెళ్లివస్తానని చెప్పి వెళ్లింది. సెకన్ల వ్యవధిలోనే తిరిగి వస్తూనే వైద్యులపై దూషణలు మొదలు పెట్టింది. పిండం టాయిలెట్‌లో పడిపోయిందని, వైద్యులు పట్టించుకోకపోవడం వల్లే తన బిడ్డ దక్కకుండా పోయిందని వీరంగం సృష్టించింది. దీంతో డాక్టర్లంతా ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అసలేం జరిగిందా? అని షాక్ అయ్యారు.పల్లవికి రెండేళ్ల క్రితం పెళ్లయింది. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నాగులగుంట గ్రామానికి చెందిన ఈమెకు రాఘ్యతండాకు చెందిన సుమతన్‌తో వివాహం జరిగింది. పెళ్లయిప్పటి నుంచి పిల్లల కోసం అత్తింటివారు ఎదురుచూశారు. ఏడాది క్రితం నుంచి పిల్లలు ఇంకా కావడం లేదని పల్లవిపై నోరుపారేసుకోవడం మొదలుపెట్టారు. దీంతో పల్లవి ఎవరూ ఊహించని డ్రామాకు శ్రీకారం చుట్టింది. ఎనిమిది నెలల క్రితం తాను గర్భం దాల్చినట్టు చెప్పింది. తన డ్రెస్‌లో బట్టలు జొప్పించుకుని గర్భం తరహా చూపించుకుంది. కట్టుకున్న భర్త, అత్తింటివారిని సహా అందరినీ తాను గర్భవతిని అని నమ్మించింది. ఆ తర్వాత ఆశా వర్కర్లను కూడా ఆమె బోల్తా కొట్టించింది. నెలనెలా ఆస్పత్రికి కూడా చెకప్‌లో కోసం వెళ్లి వచ్చేది.రోజులు గడుస్తున్నాయి. నెలలు గడుస్తున్నాయి. ఆమె కూడా తన పొట్ట సైజును పెంచేలా బట్టలు ఎక్కువ అమర్చుకోవడం చేసింది. తీరా ఈ డ్రామాకు ఫుల్ స్టాప్ పెట్టే రోజు రానేవచ్చింది. తనకు పురిటినొప్పులు వస్తున్నాయని ఇంట చెప్పింది. జనగామా జిల్లాలోని మాతా శిశు హాస్పిటల్‌కు పల్లవిని తీసుకుని వచ్చారు. తనకు పురిటి నొప్పులు వస్తున్నాయని, వెంటనే డెలివరీ చేయాలని ఆమె కోరింది. ఆమెకు నార్మల్ డెలివరీ చేస్తామని వైద్య సిబ్బంది చెప్పారు. దీంతో ఆమె తాను ఒకసారి వాష్ రూమ్ వెళ్లి వస్తానని చెప్పింది. ఆ తర్వాత కొన్ని క్షణాల్లోనే అరుస్తూ.. వైద్యులను తిడుతూ తిరిగి వచ్చింది.తన గర్భం పోయిందని, డాక్టర్లు పట్టించుకోకపోవడం వల్లే పిండం కిందపడిపోయిందని పల్లవి ఆరోపణలు చేస్తూ అరిచింది. ఆమె అరుపులతో వైద్య సిబ్బంది కొన్ని క్షణాలపాటు ఏమీ అర్థంకాక నివ్వెరపోయారు. తేరుకుని వాష్ రూం వద్దకు పిండం చూడటానికి వెళ్లారు. అంతే వారంతా షాక్ అయ్యారు. వాష్ రూంలో పిండంకు బదులు బట్టలు ఉన్నాయి. కాగా, విషయం తెలియక కొందరు ట్రీట్ మెంట్ కోసం సిబ్బంది పల్లవిని పరీక్షించినప్పుడు.. అసలు ఆమె గర్భవతే కాలేదని తెలుసుకున్నారు. ఈ విషయంపై పల్లవిని నిలదీయగా.. తిరిగి వారిపై గొడవకు దిగింది. దీంతో వైద్య సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు.పిల్లలు కావట్లేదని అత్తింటివారు తిడుతున్నారని, అందుకే



గర్భవతి డ్రామా ఆడాల్సి వచ్చిందని పల్లవి పోలీసు విచారణలో అంగీకరించింది. కొన్ని బట్టలను అమర్చుకుని గర్భం తరహా చూపించిందని, రెండు చీరలను పొట్టపై అమర్చుకుని హాస్పిటల్ వచ్చినట్టు తేలింది.ఎట్టకేలకు అసలు విషయం బయటపడింది. కానీ, ఈ ఎనిమిది నెలలు ఆమె భర్తను, అత్తింటివారిని, గ్రామస్తులను, చివరికి గ్రామంలోని ఆశా వర్కర్లను ఎలా నమ్మించిందా? నెలానెలా హాస్పిటల్‌లో చెకప్ సమయంలోనూ వైద్యుల కంటి నుంచి ఎలా తప్పించుకుందా? అనేది అర్థంకాక వారు తలలు గోక్కుంటున్నారు. పల్లవి మానసిక పరిస్థితి సరిగా లేదని గుర్తించి పోలీసులు, వైద్యులు ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

# విద్యావ్యవస్థ మార్పుల దిశగా అడుగులు

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్, హైదరాబాద్, సెప్టెంబర్ 12:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా జెట్ స్పీడ్ తో వెళ్తోంది. ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులు, విద్యావేత్తలతో చర్చలు జరుపుతోంది. ఇటీవలే విద్యా కమిషన్ ను కూడా ఏర్పాటు చేసింది. దానికి చైర్మన్ గా ఆకునూరి మురళిని నియమించింది. పలు సందర్భాల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని విద్యా విధానంలో కీలక మార్పులు తీసుకొస్తామని చెప్పిన విషయం తెలిసిందే. తెలంగాణలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో రాణించేలా మార్పులు తీసుకొస్తామన్నారు. అందుకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు.తెలంగాణలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ బుధవారం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కతోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యా వ్యవస్థలో తీసుకరావాల్సిన సంస్కరణలపై సబ్ కమిటీ ఈ సమావేశంలో తీవ్రంగా చర్చించింది. ఇటు కోచింగ్ సెంటర్ల నిర్వహణలోనూ పాటించాల్సిన మార్గదర్శకాలపై కూడా ఉపసంఘం చర్చించింది. కేంద్ర మార్గదర్శకాలు రాష్ట్రంలో అమలు కావట్లేదంటూ కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు అమలు చేయాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లలో కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లు, నీట్, ఎంసెట్ లాంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చేటువంటి సంస్థలపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను రాష్ట్రంలో అమలు చేస్తాం. కోచింగ్ సెంటర్లపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో అభ్యర్థుల భద్రత, ఫీజుల భారంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయాం. ఇంజినీరింగ్, మెడిసిన్ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ నిర్వహిస్తున్న పలు కోచింగ్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ కాలేజీలను నడుపుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. వాటిపై చర్యలు తీసుకుంటాం. ఇటు ప్రైవేట్ స్కూల్స్, ఇంటర్మీడియట్ కాలేజీల ఫీజుల నిర్ధారణపై నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నాం. ప్రభుత్వ స్కూల్స్ ను ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దగలిగితే పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ ను వేర్వేరుగా నడపడంతో మానవ వనరుల వృథా అవుతోంది.. అందువల్ల ఈ రెండింటినీ విలీనం చేసే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించాం' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**పిఠాపురం, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** ఏలేరు ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల కారణంగా పిఠాపురం నియోజకవర్గం ముంపుకు గురైన ప్రాంతల్లో ఇబ్బందులు పడుతున్న బాధితులకు రూరల్ ఎస్ ఆర్ ఎం టి ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో షీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు ఐదు లక్షల రూపాయలు విలువచేసే నిత్యావసర సరుకులను పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రేడి శ్రీనివాస్ సమక్షంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ రూరల్ నుండి బాధితులకు సహాయం అందిస్తున్న ఎస్ ఆర్ ఎం టి ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, షీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయాన్ని అందించడానికి అందరం ముందుకు రావాలని కోరారు.మానవత్వం ప్రదర్శించాల్సిన సమయము ఇది అని అందులో భాగంగానే తమ వంతు సహాయంగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుణాల పేరిట రైతులను మోసం చేసిన సెక్రటరీ



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్, నిజామాబాద్ సెప్టెంబర్ 12:** నిజామాబాద్ జిల్లా పడగల్ గ్రామ సహకార సంఘంలో ఐదు సంవత్సరాల క్రితం సెక్రటరీగా విధులు నిర్వహించి ప్రస్తుతం కొలీప్యాక్ లో విధులు నిర్వహిస్తున్న కొత్త దయాకర్ రైతుల వద్ద నుండి వారి అనుమతి లేకుండా పట్టా పాస్ బుక్ లపై క్రాప్ లోన్ తీసుకోవడం జరిగింది లోన్ రికవరీ అధికారులు రైతుల వద్దకు వచ్చి మీ భూమిపై లోన్ ఉందని కట్టని యెడల ఇంటిని వేలానికి వేస్తామని బెదిరించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది మోసపోయామని తెలిసిన బాధితులు పీఏసీసీ పడగల్ ముందర ధర్నా నిర్వహించారు రైతులను నట్టేట ముంచిన సెక్రెటరీ పై చర్యలు తీసుకునేంతవరకు ఉపేక్షించేది లేదని రైతుల భీష్మించుకు కూర్చున్నారు.మా భూములపై తీసుకున్న లోన్లను అధికారులు మాఫీ చేసి బాధితుల తరపున అండగా నిలబడాలని కోరుకున్నారు. పిఎసిసి కి చేరుకున్న విచారణ అధికారి మురళి బాధితుల వాంగ్మూలాన్ని సేకరించి విచారణ చేపడతామని తెలియజేశారు.

## అంజన్న ను దర్శించుకున్న మహిళ అఘోర

**జగిత్యాల, పెన్‌పవర్ సెప్టెంబర్12:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజనేయ స్వామిని మహిళా అఘోర దర్శించుకున్నారు.లోక కళ్యాణం కోసమే ఆలయాల సందర్శన చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే కొండగట్టు శివారులో ఆశ్రమం ఏర్పాటు చేసి ప్రకృతి సేవ చేస్తానని మహిళ అఘోర వెల్లడించారు. మానవ సేవ కంటే ప్రకృతి సేవ చాలా గొప్పదని ఈ సందర్భంగా తెలిపారు. తాను వచ్చే మార్గమధ్యంలో వైకుంఠధామంలో పూజలు చేసినట్లు అలాగే పూజలు చేసిన ప్రాంతాన్ని మాత్రం వెల్లడించలేదు మహిళ అఘోర. ఆలయాల సందర్శన కోసం హరిద్వార్ నుండి వచ్చినట్లు తెలంగాణలోని ఆలయాలన్నింటిని సందర్శిస్తానని తెలిపారు.లయ అర్చకులు ఆమెకు సాదరంగా ఆహ్వానం పలికారు.

# కాకతీయ భూములపై విజిలెన్స్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ వరంగల్, సెప్టెంబర్ 12:** కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ ఫోకస్ పెట్టింది. ఈ మేరకు రెండు రోజులుగా వర్సిటీ చుట్టూ ఉన్న ఆక్రమణలను తేల్చేందుకు సర్వే చేస్తుంది. ముఖ్యంగా సర్వే నెంబర్ 229 భూములలో సర్వే చేసి సరిహద్దు గుర్తించింది. ఇక్కడ ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు రెండు రోజులుగా యూనివర్సిటీ చుట్టూ ఉన్న కబ్జాలు తేల్చే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, గ్రేటర్ వరంగల్ టౌన్ ప్లానింగ్, కాకతీయ యూనివర్సిటీ డెవలప్ మెంట్ ఆఫీసర్స్ తో కలిసి విజిలెన్స్ అధికారులు జాయింట్ ఇన్ స్పెక్షన్ చేస్తున్నారు. ప్రధానంగా ఎప్పటి నుంచో ఆరోపణలున్న సర్వే నెంబర్ 229 భూములపై ప్రత్యేక దృష్టి పెట్టారు. బుధవారం ఆ సర్వే నెంబర్ చుట్టూ పక్కల ఉన్న బౌండరీలను గుర్తించారు. ఆ భూమిలో ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.కాకతీయ యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో కుమార్ పల్లి, లష్కర్ సింగారం, పలివేల్పుల గ్రామాల పరిధిలోని 673.12 ఎకరాల భూమిని సేకరించారు. కానీ కేయూ క్యాంపస్ చుట్టూ సరైన విధంగా రక్షణ లేని కారణంగా ఆక్రమణలు వెలిశాయి. ముఖ్యంగా కుమార్ పల్లి శివారులోని 229 సర్వే నెంబర్, పలివేల్పుల శివారు 412, 413, 414, లష్కర్ సింగారం శివారు 34 సర్వే నెంబర్ లో కూడా కబ్జాలు జరిగాయనే ఆరోపణలున్నాయిఇదిలా ఉంటే కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబుతో పాటు మరికొంతమంది కుమార్ పల్లి శివారు 229 సర్వే నెంబర్ లోనే ఇళ్లు కట్టుకుని ఉంటున్నారనే ఆరోపణలున్నాయి. దీంతోనే గతంలో వివిధ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టారు.




రూ.కోట్లు విలువైన యూనివర్సిటీ భూములను అధికారులే నొక్కేస్తున్నారంటూ నిరసనలు కూడా కొనసాగించారు. ఆ తరువాత అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో ఇదివరకు వీసీతో పాటు ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత ప్రభుత్వ పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తరువాత మరోసారి ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణతో

పాటు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీకి కూడా ఫిర్యాదు చేశారుఅకుట్ ఫిర్యాదుతో పాటు కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణ విజ్ఞప్తి మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కాకతీయ యూనివర్సిటీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజిలెన్స్ సీఐలు రాకేష్, అనిల్ ఆధ్వర్యంలో గత నెల 31వ తేదీన మొదటి దఫా జాయింట్ ఇన్ స్పెక్షన్ నిర్వహించారు. కేయూ అధికారులతో పాటు మున్సిపల్, రెవెన్యూ, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ తదితర శాఖల అధికారులతో కలిసి సర్వే చేపట్టారు.ఇదిలాఉంటే వర్సిటీ భూముల్లో ప్రధానంగా కుమార్ పల్లి శివారు సర్వే నెంబర్ 229 లో కేయూ అధికారి అయిన అశోక్ బాబు ఇల్లు ఉండటంతో ఆఫీసర్లు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు.

ముఖ్యంగా ఇదే సర్వే నెంబర్ పై ఆరోపణలు ఎక్కువగా ఉండటంతో రెండు రోజులుగా అదే ల్యాండ్ లో అధికారులు సర్వే జరుపుతున్నారు. మంగళవారం సర్వే నెంబర్ 229 భూమిని పరిశీలించిన విజిలెన్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కేయూ, మున్సిపల్ అధికారులు.. బుధవారం డీమార్కేషన్ చేపట్టారు. ఈ మేరకు సర్వే నెంబర్ 229లో పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.ఆఫీసర్లు కబ్జాగా గుర్తించిన సర్వే నెంబర్ 229లో చాలా వరకు ఇళ్లు వెలిశాయి. కాగా బుధవారం జాయింట్ ఇన్ స్పెక్షన్ టీమ్ అధికారులు హద్దులు గుర్తించి మార్కింగ్ వేయడంతో అక్కడ ఇల్లు కట్టుకుని ఉంటున్న వారిలో గందరగోళం మొదలైంది. ఇదిలాఉంటే ఓ వైపు సర్వే జరుగుతుండగా..

మరోవైపు కబ్జా ఆరోపణలున్న ఇళ్ల యజమానులకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు నోటీసులు కూడా జారీ చేశారు. దాదాపు 76 మందికి నోటీసులు అందజేశారు. దీంతో అందులో కొంతమంది కోర్టుకు వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలాఉంటే ఇప్పుడిప్పుడే కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణల వ్యవహారం ఓ కొలిక్కి వస్తుండటంతో భూఆక్రమణ దారుల్లో కలవరం మొదలైంది. కాగా కాకతీయ యూనివర్సిటీ చుట్టూ సమగ్ర భూసర్వే నిర్వహించి, అన్యాక్రాంతమైన భూములను కబ్జా చెర నుంచి విడిపించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వర్సిటీ విద్యార్థి సంఘాల నేతలతో పాటు అకుట్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు

# 111 ఎకరాలు... 262 అక్రమ నిర్మాణాలు

## హై స్పీడ్ లో హైడ్రా

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్, హైదరాబాద్, సెప్టెంబర్ 12:** అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న హైడ్రా ఇప్పటివరకు 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు హైడ్రా తెలిపింది. మొత్తం 23 ప్రాంతాల్లో ఈ కూల్చివేతలను చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. చెరువులు, నాలాలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో గత రెండు నెలలుగా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది హైడ్రా. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను నేలమట్టం చేస్తూ వస్తోంది. జంట నగరాల్లో హైడ్రా హాట్ టాపిక్‌గా మారింది.

**హైడ్రా కూల్చివేతల జాబితా:**

అత్యధికంగా అమీన్‌పూర్ చెరువు పరిధిలో 51 ఎకరాల భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది.

మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది.

దుండిగల్ కత్వా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా తెలిపింది.

ముషీరాబాద్ పరిధిలోని రాంనగర్‌లో మణెమ్మ గల్లీలో నాలాపై 3 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.

మాదాపూర్ సున్నం చెరువులో 42, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, గగన్



పహాడ్ అప్పా చెరువులో 14 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు ప్రభుత్వానికి హైడ్రా నివేదిక అందజేసింది.

హైడ్రా కూల్చివేతల్లో కొన్ని పేదలకు సంబంధించిన నిర్మాణాలు కూడా ఉన్నాయి. ఈ అంశంపై ప్రతిపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం తెలంగాణ పోలీస్ అకాడమిలో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో చెరువుల్లో 11 వేల మంది పేదలకు ఇళ్లు ఉన్నాయని.. వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అక్రమ నిర్మాణాల కూల్చివేతలో హైడ్రా తన వ్యూహాన్ని మార్చుకుంది. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై రీ-సర్వే చేసి కొత్తగా మార్క్ చేశాకే కూల్చివేత చర్యలు చేపట్టనుంది. కొన్నేళ్లుగా శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న వారి జోలికి వెళ్లబోమని హైడ్రా స్పష్టం చేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో కొత్తగా నిర్మించే ఇళ్లు, భవనాలను కూల్చివేస్తామని ప్రకటించింది. బిల్డర్ల ద్వారా బాధితులకు పరిహారం ఇప్పించేందుకూ సిద్ధమైంది.హైడ్రాకు ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులను హైడ్రాకు కేటాయించింది. వీరందరూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయని చెప్పేందుకు ఈ నిర్ణయం కూడా బలోపేతం చేస్తోంది.మరోవైపు.. హైడ్రా కూల్చివేతల అంశంపై దుమారం రేగుతుండగా, ఈ వ్యవస్థకు బలం చేకూరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. చెరువులు, నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాళ్లలో ఎంతటి మహామహులు ఉన్నా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. హైడ్రా టాస్కే చెరువులను, నాలాలను సంరక్షించడం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో హైడ్రా రానున్న రోజుల్లో మరింత దూకుడుగా కూల్చివేతల చర్యలను చేపట్టనున్నట్లు సంకేతాలు అందుతున్నాయి.ఇదిలా ఉండగా.. హెచ్‌ఎండీఏ వెబ్‌సైట్ సర్వర్‌పై ఓవర్ లోడ్ కారణంగా సేవలకు అంతరాయం కలిగింది. ఉదయం నుంచి ఓవర్ లోడ్ సమస్యతో హెచ్‌ఎండీఏ ఆన్‌లైన్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. డేటా ఓవర్ లోడ్ అయినట్లు అధికారులు గుర్తించారు. ఓవర్ లోడ్ అయిన డేటాను ప్రత్యేకంగా స్టోర్ చేసే ప్రయత్నాలు చేపట్టారు. సేవలను అతి త్వరలో పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

# ఉప ఎన్నికల సవాళ్లు... గెలుపుపై రెండు పార్టీల్లో ఆందోళన

**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** 2023 సంవత్సరం చివరి నెలలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అప్పటి అధికార భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షానికి పరిమితం అయిపోయింది. అయితే భారత రాష్ట్ర సమితి నుంచి కొంతమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో స్టేషన్ ఘన్ పూర్, ఖైరతాబాద్, భద్రాచలం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు ఉన్నారు. అయితే వీరిపై అనర్హత వేటు విధించాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలర్ట్ అయ్యారు. అంతేకాదు ఆయన ముందు ఉన్న ప్రత్యామ్నాయాలపై కసరత్తు మొదలుపెట్టారు. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే.. వాటికి సిద్ధం కావాలని నిర్ణయించారు. ఇప్పటికే పను నివేదికలను అధ్యయనం చేస్తున్నారు. అయితే ఇదే సమయంలో మరొక విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది..కోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. భారత రాష్ట్రసంతి నుంచి పది మంది ఎమ్మెల్యేలు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విధించాలని భారత రాష్ట్ర సమితి స్పీకర్ కు



ఫిర్యాదు చేసింది. అనంతరం హైకోర్టు తలుపు తట్టింది. నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేసింది. స్పీకర్ నిర్ణయం కీలకంగా మారింది. ఇక మిగతా ఎమ్మెల్యేలకు సంబంధించిన అనర్హత పిటిషన్లు స్పీకర్ వద్ద పెండింగ్లో ఉన్నాయి. అయితే ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ నడుస్తోంది.ఒకవేళ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ లేదా అవసరమైతే సర్వోన్నత న్యాయస్థానం వరకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు చెబుతున్నారు. అయితే అక్కడ ఎలాంటి ఫలితం వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అరవైపు 16 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుంటే రాజకీయంగా రేవంత్ భారత రాష్ట్ర సమితిపై అప్పర్ హ్యాండ్ సాధించినట్లవుతుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ స్థాయిలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేర్తారనేది? ఒకింత సందేహమే. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే.. వాటికి ఎలా సన్నద్ధం కావాలనే దానిపై కాంగ్రెస్ పార్టీలో లోతుగా చర్చ నడుస్తున్నట్టు తెలుస్తోంది.ఏడాది పూర్తి కాకుండానే ఉప ఎన్నికలకు వెళ్తే ప్రజల స్పందన.. రాజకీయంగా పార్టీకి ఉన్న బలాలను రేవంత్ రెడ్డి పలు నివేదికల ద్వారా తెలుసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఉప ఎన్నికలు నిర్వహించడం ఖాయం అయితే పదిమంది ఎమ్మెల్యేల్లో కొంతమంది భారత రాష్ట్ర సమితికి తిరిగి వెళ్లే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఇప్పటికే ఎన్నికల హామీలు పూర్తి చేయకపోయినప్పటికీ.. చేస్తున్న వాటితో ప్రజల్లో సానుకూల దృక్పథం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు.. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళ్తే క్షేత్రస్థాయిలో ప్రతికూల ఫలితాలు వస్తాయనే ఆందోళన కూడా ఆ పార్టీ నేతలలో కనిపిస్తోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత.. హైకోర్టు తీర్పుపై ఎలా ముందుకు సాగుతారు? ఉప ఎన్నికలు వస్తే ఎలాంటి ప్రణాళిక రూపొందిస్తారు? అనే విషయాలపై ఒక స్పష్టత వస్తుందని కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు చెబుతున్నారు.

# కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ నాలుగు పదవుల భర్తీ దిశగా అడుగులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 12:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధాన లక్ష్యం.. కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవడం. ఇందు కోసంఆయన చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోంది. పాలన గాడిలో పెట్టుకుంటున్నారు. ఈ సమయంలో కీలకమైన హోం, విద్య వంటి శాఖలకు పూర్తి స్థాయి మంత్రులు లేరు. విధేయులకు ఆ పదవులు కట్టబెట్టి మరింత దూకుడుగా వెళ్లాలని రేవంత్ అనుకుంటున్నారు. కానీ సీనియర్లు రకరకాల కాంబినేషన్లతో తెర ముందుకు వస్తూండటంతో.. హైకమాండ్ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది. తెలంగాణ కేబినెట్‌లో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఆశావహులు ఉత్సాహంగా పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయడానికి చూపించడానికి ఖాళీగా ఉంచారు. అందరికీ టార్గెట్లు పెట్టి ఎన్నికల్లో పని చేయించుకున్నారు. వారంతా ఇప్పుడు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆరు స్థానాల్లో భర్తీ చేస్తే.. ఇక పదవులు రావని అసంతృప్తి చెందే వారు ఉంటారు. అందుకే.. ఒకటి, రెండు ఖాళీగా ఉంచి కనీసం నాలుగు మంత్రి పదవుల్నైనా భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. ఇదే టార్గెట్ తో ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.క్యాబినెట్ విస్తరణలో తమకు చోటు దక్కుతుందని పలువురు సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, వినోద్ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. దళిత కోటాలో వీరిద్దరిలో ఒకరికి అచేచ అవకాశం ఉందని చెబుతున్నారు. మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తమ సీనియార్టీని గుర్తిస్తారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ..తమ తమ జిల్లాల్లో తామే ఉండటాన్ని ప్లస్ పాయింట్ గా ఎంచుకుంటున్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ మంత్రి పదవుల కోసం.. హైకమాండ్ వద్ద తమ పలుకుబడిని ఉపయోగించుకుంటున్నారు. ఎవరికి చాన్స్ వస్తుందా అన్నది సస్పెన్స్ గానే ఉంది. రేవంత్ రెడ్డి తనకు విధేయులుగా ఉండేవారిని.. పాలనలో తన వేగాన్ని అందుకునే వారిని.. సామాజిక సమీకరణాల్ని చూసుకుని కొన్ని పేర్లు రెడీ చేసుకున్నారు. గతంలోనే ఆయన ఆ జాబితా సమర్పించారు. కానీ ఇతర సీనియర్ నేతల అభ్యంతరాలతో గ్రీన్ సిగ్నల్ రాలేదు. గతంలో ఆగిపోయినా.. తాను అనుకున్నట్లుగానే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ చీఫ్ పదవి ఇప్పించుకున్నట్లుగానే మంత్రి పదవుల విషయంలోనూ తాను అనుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా హైకమాండ్ ను ఒప్పించాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

## వ్యక్తి మృతదేహం లభ్యం

**మేడ్చల్ పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** : అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మలక్ పేట్ గ్రామంలోని కుడి చెరువు వద్ద అజీత్ బావి లో వ్యక్తి మృతదేహం గమనించిన స్థానికులు పోలీస్ లకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు మృతదేహాన్ని వెలికి తీయగా మారి నర్సింహాగా గుర్తించారు. నర్సింహ మృతి పై కుటుంబకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## గాంధీలో డాక్టర్ పై రోగి దాడి

**సికింద్రాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో ఒక రోగి డ్యూటీ డాక్టర్ పై దాడికి దిగాడు. రోగి మద్యం మత్తులో ఉన్నట్లు జూనియర్ డాక్టర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జూడాలు సూపరింటెండెంట్ డా. రాజకుమారి ని కలిసారు. వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. కాకపోతే, మా కార్యాచరణ ప్రకటిస్తామని జూడాలు వెల్లడించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటన పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ఆదేశాలిచ్చారు. బందోబస్తును కూడా పెంచుతున్నట్లు హామీ ఇచ్చారు.

## చాక్లెట్ కంపెనీలో అగ్ని ప్రమాదం

**కుత్బుల్లాపూర్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి భాగ్యలక్ష్మి కాలని లోని ఓ చాక్లెట్ తయారీ కంపెనీ లో అగ్ని ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు.

## ఎమ్మెల్యేఅరికపూడి గాంధీ కౌశిక్ రెడ్డి కి సవాల్

**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరారు. అరికపూడి గాంధీ ఇంటికి వచ్చి టిఆర్ఎస్ కండువా కప్పుతానంటూ పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్య చేసిన సంగతి తెలిసిందే. నువ్వు 11 గంటలకు వస్తా అన్నావు రాకుంటే నీ ఇంటికి వస్తానని గాంధీ అన్నారు. నా ఇంటి వద్ద పోలీసు బందోబస్తు అవసరం లేదు. నీ దమ్ము ఏంటో మా దమ్ము ఏంటో తేల్చుకుందామని అన్నారు.

## పెన్నానదిలోకి భారీ బోట్లు

**కోవూరు, పెన్‌పవర్ సెప్టెంబర్ 12:** నెల్లూరు పెన్నానదిలోకి భారీ బోట్లను దించుతున్నారు. పోతిరెడ్డిపాలెం సమీపంలో పెన్నానదిలోకి రెండు భారీ బోట్లను లారీల్లో తీసుకొచ్చి.. జేసీబీల సాయంతో నీటిలోకి దించారు. అయితే ఈ బోట్లను ఎందుకు తీసుకొచ్చారనే సమాచారం మాత్రం ఎవరూ చెప్పడం లేదు. కొందరు మాత్రం పెన్నానదిలో నుంచి ఇసుకను బయటకు డంప్ చేసేందుకు తీసుకొచ్చారని అంటున్నారు. దీనిపై అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు అయితే పోతిరెడ్డి పాలెం ప్రజలు మాత్రం ఏం జరుగుతుందో తెలియక భయాందోళనకు గురవుతున్నారు. గత 2021 లో కూడా పెన్నా పొర్లు కట్ట అ ప్రాంతంలో తెగడంతో ఊరు మొత్తం మునిగిపోయి భారీ ముప్పు సంభవించింది. ఇప్పుడు అక్కడే పెద్ద పెద్ద భారీ బోట్లను దించుతున్నారు. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.